నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మెదక్

బుధవారం 25 అక్టోబర్ 2023
WEDNESDAY, OCTOBER 25, 2023

MEDAK

పేజీలు : 12
PAGES




నారాయణఖేడ్‌లో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

- సీఎం కేసీఆర్‌ది పనితనమే తప్ప.. పగతనం లేదు
- బసవేశ్వర ఎత్తిపోతల పూర్తి కావాలంటే బీఆర్ఎస్ గెలవాలి
- బీఆర్ఎస్ ఎవరికీ బీటీం కాదు.. తెలంగాణ ప్రజల టీం
- బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను గడపగడపకూ వివరించాలి
- కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దు
- కుర్చీ కోసం పాకులాడే నైజం రేవంత్‌ది
- కర్ణాటక ప్రజలు పెనంలోంచి పొయ్యిలో పడ్డరు
- 30న నారాయణఖేడ్‌లో సీఎం కేసీఆర్ సభను దిగ్విజయం చేయాలి
- ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు
- నారాయణఖేడ్‌లో అలయ్‌బలయ్‌లో పాల్గొన్న మంత్రి

మధ్యపేజీల్లో..

నారాయణఖేడ్ ప్రజలు, కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయించిన మంత్రి హరీశ్‌రావు

## పాలపిట్ట సాక్షిగా..

# బీఆర్ఎస్‌ను గెలిపించాలి



నారాయణఖేడ్‌లో జరిగిన కార్యక్రమానికి హాజరైన ప్రజలు, కార్యకర్తలు

దసరా పండుగ రోజు పాలపిట్టను చూసే ఆచారం మనదని, పాలపిట్ట సాక్షిగా సీఎం కేసీఆర్, బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మంత్రి తన్నీరు హరీశ్‌రావు ప్రజలు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్‌కు ఎప్పుడూ ప్రజల కోసం ఆరాటమే కానీ మరో ఆలోచన లేదన్నారు. నారాయణఖేడ్‌లోని రెహమాన్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం నిర్వహించిన అలయ్‌బలయ్‌లో స్థానిక ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ...సీఎం కేసీఆర్ చొరవతోనే నారాయణఖేడ్ దశదిశ మారి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దని తెలంగాణ ప్రజలకు సూచించారు. కర్ణాటక ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మి పెనంలోంచి పొయ్యిలో పడ్డారని చెప్పారు. అక్కడ గత ప్రభుత్వ హయాంలో ఏడు గంటల విద్యుత్ సరఫరా చేస్తుంటే, కాంగ్రెస్ వచ్చిన తర్వాత మూడు గంటలకు తగ్గించారని చెప్పారు. పొరపాటున కాంగ్రెస్ గెలిస్తే ఇప్పుడు కొనసాగుతున్న పారదర్శక పథకాలన్నీ మళ్లీ పైరవీకార్ల చేతుల్లోకి పోతాయన్నారు. తనలో బీజేపీకి వ్యతిరేకంగా పోరాడే డీఎన్ఏ ఉందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అంటున్నారని, మరి తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి డీఎన్ఏ ఏందన్నారు. ఏబీవీపీ మొదలుకుని తెలుగుదేశం ఇప్పుడు కాంగ్రెస్‌లో ఉన్నారని, కుర్చీ కోసం ఎన్ని పార్టీలైనా మార్చే వ్యక్తి రేవంత్‌రెడ్డి అని ఎద్దేవా చేశారు. గతంలో సోనియాగాంధీని బలిదేవత అన్న రేవంత్‌రెడ్డికి ఇప్పుడు ఆమె దేవతలాగా కనిపిస్తుందని, ఏ ఎండకు ఆ గొడుగు పట్టే నైజం రేవంత్‌రెడ్డిదన్నారు. బీఆర్ఎస్ తెలంగాణ ప్రజల టీం అని మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం పరితపించే సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీని మళ్లీ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

- నారాయణఖేడ్, అక్టోబర్ 24

## బీఆర్ఎస్‌కు గ్రామాల్లో

# అపూర్వ స్పందన

- సీఎం కేసీఆర్‌కు మద్దతుగా భారీగా చేరికలు
- వివిధ మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరిక
- గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్
- ఎమ్మెల్యేను కలిసి మద్దతు ప్రకటించిన వివిధ సంఘాల నాయకులు
- బీఆర్ఎస్‌లో అన్ని వర్గాలకు సమప్రాధాన్యం

8

## ఎన్నికల్లో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

- దుబ్బాకకు టైం పాస్ ఎమ్మెల్యే రఘునందన్‌రావు
- అమాయక ప్రజలను మోసం చేసి గెలిచిన బీజేపీ ఎమ్మెల్యే
- దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి
- ఎంపీ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన వివిధ పార్టీలకు చెందిన మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు

నిపుణ IVలో..



బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ సీనియర్ నాయకుడు నాయిని రాజ్‌గోపాల్, అతడి అనుచరులకు కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి



వట్‌పల్లి : ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ నాయకులు

# అభివృద్ధిలో పటాన్‌చెరు ఆదర్శం

- బీఆర్ఎస్‌లో చేరిన బండ్లగూడ కాంగ్రెస్ నాయకులు
- గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి
- బండ్లగూడలో ఇంటింటా ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే

8



బండ్లగూడలో పార్టీ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి